

పనగల్లుదాటి ఒడ్లపొంటబడి ఉరుకుతా వుండు మల్లిగాడు. అనయ్య ఆ వెంటబడి తిరుముతుండు. ఒడ్లపంటబడి ఉరుకుడా పెద్దమనిషికి చాతగాలేదు. ఏడ జారి పొలం బురుదలబడ్తనో అని బుగులుపడ్డ అయ్య, ఒక పెద్ద దమ్ముదీసుకోని ఎనుకకు మల్లిండు. "ఇగ దొరకవే దొరకవా!" అని కీక పెట్టు దూరానున్న కొడుక్కు ఇనవచ్చేటంత పెద్దగ కీకవెట్టిండు. పొలం చుట్టు తిరిగి బాని కొనాకు జేరిండు పెద్దమనిషి. గెట్లపొంట ఉరికి ఉరికి అడికేచేరినడు మల్లిగాడు. 'దొరికితివిరా' అన్న అయ్య అంకె ఇనంగనే పక్కనున్న మోటబాయిల ఒక్క దుంకు దుంకిండు మల్లిగాడు. అయ్యకు మల్ల చెమటలు బుట్టినయి. గొంతె తగ్గిండు పెద్దమనిషి. "ఎందుకు తిప్పలు పెడతవురా, ఇంటికాడ మీ అవ్వ గోడుగోడున ఏడుస్తుంది. బుక్కెడంత దినిపోదువురా" అని బతిలాడిండు. "చాతనైతె దొకుంచుపో, అవ్వ నామీదేడుస్తుందా నీమీదనా!" అని బుడుంగున మునిగిండు. పెద్దమనిసి నోరు తడవడ్డది. పెన్నాన్ని కుంచ చాతగాకోడు కొడుకు కోసం అద్దునబెడ్డడు. తిరిగితిరిగి కడుపుల గాత్తె అదే వత్తడు ఇంటికి. అనుకోని ఎనుకకు మల్లిండు. పనులు పాడుజేసుకోని ఆని కోసం ఎంతకని దిరుగుతడు. దొడుకుతె తొవ్వగలగొట్టాన్నన్నంత కోపం వత్తుంది. జానెడు లేడు. తనంకె చొప్పచెండు కంటె అల్కనాదు ... అని రోగం అడే తిరుగుద్ది. దానిరోగం గూడ దడేతిరుగుద్ది. విచ్చేడిచి అక్కడ దొకుంటది. చోరదెక్కవా తనాకి బతిలాడి దొకుంచే అంకె యాడుదాకు కుంటది. అడ్డమైన తిట్లన్ని తినవే తిడ్తది. చోరన్ని జాత్తెనే తవక్కన్నమొంటనట. ఆడు తనకుమాత్రం కొడుగ్గాకపాయెనా! అని మంచికోసమేనాయె తను అన్ని గోస్పడ్డది. తినను తన మంచికోసం తనయ్య ఎన్ని దెబ్బలు గొట్టతే. అన్ల సగం దెబ్బలన్న బడ్డెయా తన కొడుకుమీద. ఇట్ల ఎంజెందో అలోచిచ్చుకుంట తన పనిమీద తాను వోయిండు.

చిన్న మల్లిగాడు సోపకొట్టి, గుట్టమీదికి వోయిండు. తనొక్కడే పోయిండా తన సోపతిగాండ్లెంతమంది రాలేదు! అల్లం దరివి అల్లయ్యలు గిట్లనే కొడుతుంరా! కొజానోయే సోపల కొగనాడు పోకపోతేం కాదు. గుట్టమీదికి కొజా వోతడు గనుకవా! ఏదానికి ఒక్కనాడు బల్కి రెండు వాల్లు. పొద్దెది బోవుకుంట తాతీలున్న వాడు బోతేందంటడు అల్లయ్య. తాతీలున్న వాడు గోటీలు బొంగరాలంగావాలె. తాతీల్లు ఆడుకునుటానికి త్తరుగని గుట్టమీదికి బోవుటానికి రాకె గుట్టమీదినుంచిరాంగనే ఈపు బగులుతదేమోననుకున్నడు మల్లిగాడు. బుగులు పడుకుంటనే ఇంట్ల కాలువెట్టిండు. అయాల్లకు అల్లయ్య ఇంట్లలేడు. అవ్వ దగ్గరికివోయి, బువ్వ బెట్టేమ్మకోని తలె ముంగల కూకున్నడు. అవ్వగూడ గోస్పడ్డది. అయ్యవడెగక చెయ్యకు గుట్టమీదికి వోయినందుకు. అయ్య రెండు కడుగాన్నో మల్లిగానికి, మనసు కెక్కలే. అయ్య సంపాయించందే అల్లకూడు కాలివోతది. అందుకని అయ్య చెప్పినటిట్టా అన్నది. అల్లవ్వ. అల్లయ్య అయినెకు పెట్టింది అయినె తనకు పెట్టిండు. తాను బుక్కెముందు గిన తనతోటి తనయ్య కూరాదనానుగిన రాయించుకున్న డా. కన్నందుకు తెనుతుండు......అల్లయ్య తన మంచికోసమే చెప్పుతుండట. అందుకని అయినె చెప్పినట్టి నాన్నన్నది అల్లవ్వ. తన మంచికోసం చెప్పితె తానుమాత్రం ఎందుకినడు. చిన్నప్పుడు తన మంచికోసం తనను సోపలకు పోమ్మన్నడు. తను పోతలేడా! తన మంచి తనకు దెల్వదా!...బుక్కెడంత దిని సోపలకు పోదామనుకుంటనే వుండు. ఇంతలయాన్నుంచో రానే వచ్చిండానయ్య. బుక్కెడు నోట్ల పెట్టుకున్నడో లేదో 'ఎతతే లోపట' అని అయ్య అంకె యినపడ్డది. తాను బువ్వదింటున్న సంగతి దెల్వంగనే 'అన్నియ్యల్ల ఎండదెబ్బ బుడ్డతది.' అని ఒక్క అరుపరిచేటాల్లకు మల్లిగాడు ఒక్క గంతేసి దిడ్డిగుంట అటల బడ్డడు.

అన్నుంచి అల్లయ్యను ఉరికిచ్చి, ఉరికిచ్చి తామరికి వురికి అయ్య నలిపిచ్చిండు. బాయిలనుంచి గడ్డెక్కి, తడిసిన బట్టలుతుక్కని పిండుకోని తడి బట్టలే తొడుక్కున్నడు. పెయిమీదియ్యి ఎండుతయి. అటూ ఇటూ చేనల్లా చెల్కల్లా పడి తిరిగిండు. దోసచేన్ల పడి వాల్ల దోసకాయలు దెంపుక తిన్నడు కడుపుల గాత్తె. ఇగేం జెయ్యాలె. ఏంపని లేదాయె మల్లిగానికి. మల్ల గుట్టమీదికి పోదామనుకున్నడు. నిన్నంటే సోపతిగాన్లతోటి పాయె ఇయ్యాల తేమున్నది గుట్టమీద. పిల్లబాటపొంటి బాటెటువోతె అటు దారిపట్టిండు. ఒక చింతచెట్టుకింద పచ్చగడ్డిమీద పండి గొడి పేవు కన్నుమూసి కునుకుదీసిండు. ఎండ నెత్తిమీదికెక్కింది. కన్లు నలుసుకోని లేసి సూసిండు. మల్ల బయిలెల్లిండు. నడిదారి పొన్న జెగమెరుసుకుంట ఏందో కోకతి దొస్తు పాము బారుతుంది. మల్లిగానికి చల్ల చెమటలు వోసినయి. దండం పెడ్తె పాము పారిపోద్దని కతలిన్నడు మల్లిగాడు. రెండు చేతులు జోడిచ్చి దండం పెట్టవోయిండు. చేతులు రాలే. పాము తన దారిన తాను వోయింది. మల్లిగాడనుకున్నడు. తాను దండం పెట్టినందుకే పాం తనను దయదలచి పారిపోయిందని. తను మనసుల దండం పెట్టాలని అనుకున్న సంగతిగూడ పాముకు దెలిసింది. రేపు పొద్దుగాల నాగమయ్య గుల్లెకు వోయి దండం పెట్టాలనుకున్నడు. మల్ల కాల్లు ఆడిచ్చిండు. నడుత్తావుండు దూపయితుంది. ఎండల ఏడ పీల్లున్నదీ ఎరుకలేదు. అటీటు మోట బాయిలన్న లేవు. పక్కపొంట ఒక ఒర్రె బారుతుంది. పోయి కడుపునిండ నీలుదాగిండు. పక్కపొన్న వున్న గుండుమీద కూకుండి అలసట దీర్చుకుంటుండు. గుండు దొర్లింది. పక్కకు ఉసికల పడ్డడు. గుండుకింద ఒక బూరుజెలు విగ్గురవోతుంది. పక్కకున్న రాయి దీసికోని దానిమీద ఇసిరిండు. తేలు నజ్జునజ్జయింది. ఒక్కటిపిల్లు పోలోతిగ లాపు కమ్ముకున్నయి. ఘల్లుబుక్కడు నీలుదాగుతామని ఒర్రెల చెయిపెట్టిండు. నీరుకట్టె తలకాయి లాపెట్టుకోకని ఈదుకుంట వత్తుంది. రాయిదీసుకోని దాని తలకాయ మీద వాటగ గొట్టిండు. దచ్చింది. తోక గొల్లకోని కొల్లకోని దాన్ని దీసి గడ్డకు కొరేసిండు. నదెక్క సాగిచ్చిండు. తన కాల్లు తనకు దెల్వకుంటనే ఊల్లెకు దీసుకపాయినయి. ఊల్లెకు వొంగనే సోప యాది కచ్చింది. సోపతి పిలగాన్లతోటి వోయి ఆడుకుందా మనుకున్నడు. గునగున సోపల కురికిండు. పంతులు లేడు పిలగాండ్లందరు చెట్లకు నీల్లవోత్తుండ్రు. పొద్దట్నుంచి

(49-వ పేజీ చూడండి)

# విజ్ఞాన వీధులు

వై. యస్. శర్మ, అనంతపురం.

—స్త్రీ పురుషుల కామవాంఛ సృష్టిని ముందుకు సాగించే అమరజ్యోతి. ఈ అమరజ్యోతి దావాగ్నియై సంఘాన్ని మింగకుండా రక్షించడానికే వివాహసంస్థ యేర్పడింది.

—భూమి తానేర్పడకముందు సూర్యుడిలో కలిసి ఉండేది. భూమి మాత్రమే కాదు. గ్రహాలన్నీని.

కె. సరళాదేవి, చోడవరం.

—విత్తనాలనుంచి కొత్తగా బయల్దేరిన మొక్క ఆకులు దళసరిగా ఉంటాయి. చింతగింజ చిక్కుడు గింజ పాతినప్పుడు వేరు క్రిందికి దిగి ఈ గింజల బద్దలు పైకి వచ్చేస్తాయి. అవి ఆకులు కావు. ఈ బద్దల లోంచి మొక్క ఆహారాన్ని గ్రహించుకుంటుంది.

—సిగరెట్టుపెట్టెలలోని ముచ్చికతు తగరమూ సీసముల మిశ్రమము. ఇది సున్నములోని ఆమ్లజనితో కలిసినప్పుడు—అనగా రాసాయనిక క్రియ జరిగినప్పుడు వేడి పుట్టును. సున్నమూ బెల్లమూ, సున్నమూ చింతపండురసమూ కలిసినా యిల్లే.

భాస్కర శంకరనారాయణగారు,
గూడూరు.

—శుక్రగ్రహానికి కూడా భూమికి లాగే మబ్బుల ఆవరణ కలదు. అందువల్ల శుక్రగ్రహముయొక్క ముఖతలము ఎట్లున్నదో తెలియడము లేదు.

జాస్తి జవహర్లాలు, గుంటూరు.

—వెల్తురూ, వేడిమీ తరంగరూపమున ప్రసరించుచున్నది విజ్ఞానశాస్త్ర విద్యార్థుల కందరికీ తెలియును. అయితే సూక్ష్మరంగములో మాత్రము ఇవి గుళికల వర్షమువలెనే కనపడుచున్నది క్వాంటం (అనగా గుళికా) వాదము. ఈ గుళికల బలమూ గతి బలమూ, ఆవేగము, ఒత్తిడీ—మొదలగు గుణములను పరామర్శించునది క్వాంటం మెకానిక్సు. దాని ముఖ్య ఫలితము $J = \sqrt{J(J+1)}$ అన్న సూత్రము సూచిస్తుంది.—సాపేక్ష సిద్ధాంతాన్ని అయిన్‌స్టీన్ తరవాత చాలా మంది "జీర్ణము" చేసుకున్నారు.

పొడవూ, కాలమూ, ఇత్యాదులు 'ఇంత' అన్న స్థిరనిశ్చయము లేదనీ, కొలిచే వారి గమనపరిస్థితులను బట్టి ఉంటాయనీ అన్నది సాపేక్ష సిద్ధాంతపు మూల సూత్రము.

జె. వి. సూర్యకుమారి, రాజగంగపూర్.

—రేడియో తరంగాలు, కాంతి తరంగాలూ ఉష్ణతరంగాలూ వంటివే. (అయితే వీటి తరంగాయతి హెచ్చు.) భూమిని అంటి, గాలిపొరలపైన, అయానుల ఆవరణమున్నది. రేడియోతరంగాలు ఈ అయనావరణమును తాకి మళ్లీ భూమివైపు-అద్దమును తాకి వెల్తురు మళ్లినట్లే—మళ్లుతాయి. మళ్లీ భూమికి తాకి పైకి మళ్లుతాయి. ఇలాగు పరావర్తమైన రేడియో తరంగాలవల్లనే భూమికి ఒకప్రక్క ప్రసారమయే సంకేతాలను భూమికి మరోక పక్క నుంచి వినగలుగుతున్నాము.

కదిరి దండాసిగారు, సోంపేట.

—పంటిని రాయితో కొట్టినట్లయిన నొప్పి కలుగునని అందరికీ తెలిసిన విషయమే. కొట్టినప్పుడు పంటికిగట్టి ఒత్తిడి కలిగి నరాలకు అంది, నొప్పి కలిగించును. అదేరీతిగా పళ్లమధ్యన పడిన రాతిని నొక్కినప్పుడు పంటికి ఒత్తిడి కలిగి తద్వారా నొప్పి కలుగును. పంటికి అడుగు భాగములో ఒత్తిడి కలుగుట అసామాన్య అనుభవము. అందుకే అంత బాధ. ★

## మంకు

(12-వ పేజీ తరువాయి)

రానందుకు చెప్రాసి గోప్పడ్డడు. మల్లిగానికి కన్లు మండుతున్నాయి. కాల్లు గుంజుతున్నాయి. కని చెప్రాసి ఆనితోటి ఎనిమిది గజాల లోతు బాయిల మంచినీల్లు చేద పెట్టిండు. ఆ సోపల పంతులు నెలకు నాలుగు మాట్ల పాటాలు జెప్తె మా ఎక్కువ. సోపచుట్టు కూరగాయల చెట్లు. కాసిన కూరగాయలు పంతులు తను దిని, తనూరికి పంపిచ్చుకుంటడు. మల్లిగాని చేతులు బీక్కపోతున్నాయి. నీల్లు గుంజలేక గుంజలేక బొక్కన బాయిల పడేసిండు. తాను బాయికాడ గూలపడ్డడు. బొక్కన బాయి లేసినందుకు మల్లిగాన్ని చెప్రాసి గోప్పడ్డడు. సోపతి గాన్నచ్చి లేపట్టి కూకుండ పెట్టిండు. మల్లిగాని పెయ్యి గాల్తుంది. సోపలకు దీస్కపోయి తల్లేసి పండ పెట్టిండు సోపతిగాన్ను.

పొద్దంగంగ ఇంటి కచ్చి చూస్తే మల్లిగాడింటికి రానేలేదని తెలిసింవాల్లయ్యకు. మల్ల సంకల కట్టె బెట్టుకోని, బయెల్లిండు పెద్దమనిసి. సోపలకు గిన పోయిండేమోనని తిరిగితిరిగి అడికె చేరిండు. తల్లిమీద సొమ్మసిలి పన్న తన కొడుకును జూసెటాల్లకు పొద్దట్నుంచున్న కోపమంత కరిగింది పెద్దమనిసికి. 'మల్లిగా' అన్నడు గార్వంగ. ఆ మాటల ఎంత గార్వం ఒలకబోయాల్నన్నా నా చాతగాలేదు పెద్దమనిసికి. 'నీ కష్టలుకు దొరుకనని!' లేకె పురుకబోయిండు మల్లిగాడు. కని చాతగాలే. లెవ్వబోయిండు గని మల్ల గూలపడ్డడు. పెద్దమనిసి కన్లు గిల్లున దిరిగినయి. యాన్నుంచో ఎండిపోయిన చెర్ల చెలిమె బడ్డట్టు, కన్లల్ల నీల్లూరినయి. సలసల కాగుతున్న రొట్టె పెంక మీద పడ్డట్టు మల్లిగాని పెయిమీద అల్లయ్య కన్ల నీల్లు పడి సుర్రుమని ఆరిపోయినయి. మల్లిగాన్ని బుజానేసుకోని యింటికి బయల్లెల్లిండు పెద్దమనిసి. 'నే నింటికి రాను బో, నన్ను నువ్వు గొడ్తవ్' అనుకుంట, కాల్లూ చేతులూ గొడ్తుండు అనయ్యకు. ఇన్నాల్ల గొట్టిన కసి తీర్చుకుంటుండేమోకి పెద్దమనిసి ఊపు సున్నం సున్నమయింది.

ఇంటికి పోయి పక్కమంచంవాల్చి, గొంగ జేసి మల్లిగాన్నండ్ల పొరేసిడాంక కంట తెట్టె మోసుకచ్చినట్టున్న దాల్లయ్యకు. అల్లవ్వచ్చి ఆని పక్కల గూకుండి, ఏడ్చింది. మల్లిగానికీ ఏడుపచ్చింది. 'ఇంత మంకు బనికిరాదురా' అని బుదర గిచ్చిందాల్లవ్వ. తినదా మంకు? ఆ మాటనే అల్లయ్యకు జెప్పుడు చాతగాదేంది అల్లవ్వకు? అని అందామనుకున్నడు కని మాట్లాడె చాతనైతెగద! బొర్లబొక్కల పండి మొకం మలుసుకోని గోడుగోడుమని ఏడ్చిండు పోరడు పాపం. 'అని మంకుతనంతోటి ఆనే మంచాన బడ్డడు. మందుల మల్లయ్యను బిల్చుకత్తా'నని అల్లయ్య అవుతలబడ్డడు.

★

65 సం॥ లుగా లోక ప్రఖ్యాతిచెందిన

**మదనమంజరి మాత్రలు**

ఈ మాత్రలు స్వప్నదోషము. శీఘ్రపతనము. ధాతుక్షీణమువలన పుట్టురోగములను తొలగించి, శుద్ధ వీర్యమును పుట్టించి, ధాతువును గట్టిపరచును. అజీర్ణమును పారదోలి. జీర్ణశక్తిని వృద్ధి పరచును. శరీరమునందు ఉత్సాహమునిచ్చును.

40 మాత్రలు వెల రు. 1-4-0 లు.

**మదనమంజరి ఫార్మసీ**

184, వైరాగియాడు రోడ్డు. మద్రాసు-1.

బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్స్-పార్కురోడ్

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్

ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లుకావాలి